ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.10.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

2. బిమ్స్ టెక్ హోం మంత్రుల తొలి సమావేసం ఈరోజు కొత్తఢిల్లీలో జరుగుతుంది.

3. 2047 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 30 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయెల్ ధీమా వ్యక్తం చేశారు.

4. డెన్మార్క్ ఓపెన్ 2026 టోర్నమెంట్‌లో ఈరోజు పీవీ సింధు, సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్ శెట్టిల జోడీ భారత్ తరఫున బరిలోకి దిగుతుంది.

-----------------------------

**GOVERNOR- APPOINTMENT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సిక్కిం గవర్నర్‌గా సేవలందిస్తున్న ఓం ప్రకాష్ మాథుర్‌ను కేరళ నూతన గవర్నర్‌గా నియమించారు. కేరళ ప్రస్తుత గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను తమిళనాడు గవర్నర్‌గా బదిలీ చేశారు. సిక్కిం కొత్త గవర్నర్‌గా దుష్యంత్ గౌతమ్ నియమితులయ్యారు. అలాగే, ఒడిశా గవర్నర్‌గా బ్రిజ్ మోహన్ రామ్, కర్ణాటక గవర్నర్‌గా డాక్టర్ సుధా యాదవ్, ఉత్తరాఖండ్ గవర్నర్‌గా డాక్టర్ ధాల్ సింగ్ బిసేన్‌లను రాష్ట్రపతి నియమించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పరిపాలనా సౌలభ్యం, రాజ్యాంగ పరమైన నిర్వహణను మరింత మెరుగుపరిచే

దిశగా ఈ ఉన్నత స్థాయి నియామకాలు జరిగాయి. రాజకీయ అనుభవం ఉన్న ప్రముఖులకు ఈ కీలక బాధ్యతలను అప్పగించారు.

**NSD**

---------------------------

**BIMSTEC-DELHI**

బిమ్స్ టెక్ హోమ్ మంత్రుల తొలి సమావేసం ఈరోజు న్యూఢిల్లీలో జరుగుతుంది.ఈ సమావేశంలో ఉగ్రవాదం, సరిహద్దుల దాటి జరిగే నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, రాడికలైజేషన్, అక్రమ ఆర్థిక లావాదేవీలు, సైబర్ ముప్పులపై ప్రధానంగా చర్చిస్తారు. ఉమ్మడి భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో సభ్య దేశాల ఉమ్మడి సంకల్పాన్ని ఈ సమావేశం ప్రతిబింబిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు.బంగాళాఖాత ప్రాంతంలో ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని పెంపొందించేందుకు బంగ్లాదేశ్, భూటాన్, భారత్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్ దేశాలతో బిమ్స్ టెక్ ఏర్పడింది. ఈ రెండు రోజుల సమావేశానికి బంగ్లాదేశ్ హోంమంత్రి సలావుద్దీన్ అహ్మద్ స్థానంలో హోం వ్యవహారాల సీనియర్ సెక్రటరీ మంజుర్ మోర్షెద్ చౌదరి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ సమావేశంలో పాల్గొంటుంది. ప్రాంతీయ భద్రతను పటిష్టం చేయడంలో, పరస్పర సమన్వయాన్ని పెంచడంలో, భవిష్యత్తులో ఉగ్రవాద కట్టడికి సభ్య దేశాలన్నీ ఒకే తాటిపైకి వచ్చేందుకు ఈ ఉన్నత స్థాయి సమావేశం ఎంతో కీలకమైనదిగా భావిస్తున్నారు.

**NSD**

---------------------------

**DILLI DIALOGUE- GOYAL**

2047 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 30 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయెల్ ధీమా వ్యక్తం చేశారు. కొత్తఢిల్లీలో నిన్న జరిగిన ఢిల్లీ డైలాగ్ 2026 సదస్సునుద్దేశించి మాట్లాడుతూ.... ప్రపంచవ్యాప్తంగా సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, భారతదేశం స్థిరమైన వృద్ధిని సాధిస్తోందని తెలిపారు. దేశ అభివృద్ధి ప్రయాణంలో యువత కొత్త ఆలోచనలు, వినూత్న దృక్పథాలతో చురుగ్గా పాల్గొనాలని 140 కోట్ల మంది జనాభా ఉన్న మన దేశంలో యువత ప్రధాన బలమని గోయెల్ పేర్కొన్నారు.

ఇతర దేశాలు వృద్ధాప్య జనాభాతో సతమతమవుతుంటే, భారత్ లో సగటు వయస్సు 30 ఏళ్ల లోపే ఉందని, వచ్చే మూడు దశాబ్దాల పాటు ఇదే స్థితి కొనసాగుతుందని వివరించారు.

**BYT- PIYUSH GOYAL**

దేశ భవిష్యత్తుపై, యువత శక్తి సామర్థ్యాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. యువ పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని గోయెల్ పిలుపునిచ్చారు.

**NSD**

----------------------------

**SHIVRAJ-PMDDKY**

వ్యవసాయ వృద్ధికి జిల్లా స్థాయి ప్రణాళికలు, వివిధ శాఖల మధ్య సమన్వయం కీలకమని కేంద్ర వ్యవసాయ, శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పై నిర్వహించిన జాతీయ సదస్సులో మాట్లాడుతూ... క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లే ఈ పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు.తక్కువ వ్యవసాయోత్పత్తి, సరిపడా రుణాలు అందని 100 వెనుకబడిన జిల్లాలకు ఈ యోజనలో పెద్దపీట వేస్తామని చౌహాన్ స్పష్టం చేశారు. వరి కోత తర్వాత ఖాళీగా ఉండే భూముల్లో మిషన్ మోడ్‌లో నూనెగింజలు, పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని మరింత విస్తృతం చేయాలని, తూర్పు భారతదేశంలో సంస్థాగత రుణాల వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలను ఘనంగా సత్కరించారు.

**NSD**

----------------------------

**NADDA ICMR RESEARCH CENTRE**

హిమాచల్ ప్రదేశ్‌లో ఆరోగ్య సౌకర్యాలను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం మద్దతు ఇస్తోందని కేంద్ర ఆరోగ్య సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. లాహౌల్-స్పితి గిరిజన జిల్లాలోని కీలాంగ్‌లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో దేశంలోని మొట్టమొదటి హై-ఆల్టిట్యూడ్ హెల్త్ రీసెర్చ్ సెంటర్‌కు శంకుస్థాపన

చేసిన అనంతరం మాట్లాడుతూ .హిమాలయ ప్రాంతాల ఆరోగ్య సవాళ్లను, ఎత్తైన ప్రాంతాలలో మోహరించిన సిబ్బంది ఆరోగ్యంపై వాతావరణ ప్రభావాలను అధ్యయనం చేయడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని నడ్డా పేర్కొన్నారు. గిరిజన ప్రజలకు, భద్రతా సిబ్బందికి ఇది ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ పరిశోధనా కేంద్రం ఏర్పాటులో ఐసీఎంఆర్, ఆర్మ్డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ మధ్య జరిగిన సహకారాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేత్, ప్రతిపక్ష నేత జై రామ్ ఠాకూర్, ఎంపీ కంగనా రనౌత్ తదితరులు పాల్గొన్నారు.

**NSD**

**---------------------------**

**JAISHANKAR-EXHIBITION**

భారత పురోగతికి సాంకేతికత, సంప్రదాయం కలిసి నడవాలని  కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలో హీలింగ్ అండ్ వెల్‌బీయింగ్ ఇన్ సౌత్ ఏషియన్ టెక్స్ట్స్ అండ్ ప్రాక్టీసెస్ ప్రదర్శనను ప్రారంభించిన ఆనంతరం మాట్లాడుతూ వ్యక్తికి, సమాజానికి, ప్రకృతికి మధ్య ఉన్న సంబంధాన్ని నాగరికతా దృక్పథం ద్వారా నిరామయత అన్వేషిస్తుందని జైశంకర్ అన్నారు. వైద్యులు, సర్జన్లు, హకీమ్‌లు, సన్యాసులు, మూలికా నిపుణులు అందించిన సేవలను గుర్తించి, వారి జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. సాంప్రదాయ విజ్ఞానం సమకాలీన పరిశోధనలకు విలువైన దృక్పథాలను అందిస్తుందని, విశ్వసనీయ పరిశోధనల ద్వారా కొత్త అవకాశాలను గుర్తిస్తుందని తెలిపారు. మన ప్రాచీన వైద్య విధానాలు, గ్రంథాల్లో ఉన్న ఆరోగ్య రహస్యాలు నేటి ఆధునిక కాలంలో కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని జైశంకర్ అభిప్రాయపడ్డారు. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూనే, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు.

**NSD**

**---------------------------**

**GOVT-DRAFT NATIONAL STEEL POLICY**

భారత్‌ను ప్రపంచ ఉక్కు రంగానికి కేంద్రంగా మార్చేందుకు, పర్యావరణ హిత ఉక్కు పరిశ్రమను అభివృద్ధి చేయడానికి , దేశ వ్యాప్తంగా పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ స్టీల్ పాలసీ-విజన్ 2047 రూపొందించిందని కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ తెలిపింది. ముడి ఉక్కు ఉత్పత్తి 2014-15లో 89 మిలియన్ టన్నుల నుంచి 2025-26 నాటికి 170 మిలియన్ టన్నులకు పెరిగిందని . 2047 నాటికి ముడి ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచి 604 మిలియన్ టన్నులకు చేర్చాలని, తుది ఉక్కు డిమాండ్‌ను 505 మిలియన్ టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుందని  మౌలిక సదుపాయాలు, గృహనిర్మాణం, రవాణా రంగాలలో ఉక్కు వాడకాన్ని ప్రోత్సహించడంపై ఈ ముసాయిదా విధానం దృష్టి పెట్టింది. హరిత ఉక్కు ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా ఉద్గారాలను తగ్గించాలని యోచిస్తోందని ఆ శాఖ తెలిపింది.

**NSD**

----------------------------

## REV. SC-CENTRE-CANCER DRUGS

క్యాన్సర్ మందుల గరిష్ట రిటైల్ ధర పై మార్జిన్‌ను 30 శాతానికి పరిమితం చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం ముందు కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే, కేవలం క్యాన్సర్ మందులకే కాకుండా అన్ని రకాల మందులు, వైద్య పరికరాలపై ఉన్న అధిక మార్జిన్ల సమస్యను ఈ నిర్ణయం పరిష్కరిస్తుందా అని ధర్మాసనం ప్రశ్నించింది. రిటైలర్లకు ఐదు వేలకు అందే గుండె స్టెంట్ ధర ఎంఆర్‌పీ వద్ద పాతిక వేలు ఎందుకు ఉంటోందని కోర్టు ఆరా తీసింది. స్టెంట్లకు ఇప్పటికే ధరల పరిమితి ఉందని ఎస్జీ మెహతా బదులిచ్చారు. ఈ కేసు విచారణను అక్టోబర్ 27కి కోర్టు వాయిదా వేసింది.

**NSD**

----------------------------

## NEPAL FLOOD

నేపాల్‌లో సంభవించిన వరదల కారణంగా హైకింగ్ ట్రైల్స్, వంతెనలు కొట్టుకుపోవడంతో వంద మందికి పైగా విదేశీ ట్రెక్కింగ్ యాత్రికులు వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయారు. కాట్మండుకు

పశ్చిమంగా సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న గూర్ఖా జిల్లాలో తెల్లవారుజామున కొండచరిలు విరిగిపడటంతో బుద్ధి గండకి నది ప్రవాహం అడ్డుపడి, దిగువ ప్రాంతాల్లో వరదలతో 12 మంది విదేశీయులతో సహా మొత్తం 321 మందిని అధికారులు రక్షించారు.
నదిలో నీటి మట్టం తగ్గినప్పటికీ, రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుందని సైన్యం తెలిపింది. చిక్కుకున్న యాత్రికులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

**NSD**

---------------------------

**IMD WEATHER**

ఈరోజు  ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్ రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, జమ్మూ-కశ్మీర్-లడాఖ్, గిల్గిత్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్ , రాజస్థాన్‌లలో ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని తెలిపింది . ఈశాన్య భారతదేశం, హిమాచల్ ప్రదేశ్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**BADMINTON-DENMARK OPEN 2026**

ఈరోజు  ప్రారంభం కానున్న డెన్మార్క్ ఓపెన్ 2026 టోర్నమెంట్‌లో పీవీ సింధు, సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టిల జోడీ భారత్ తరఫున బరిలోకి దిగనుంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ నంబర్ వన్, ఒలింపిక్ ఛాంపియన్ అన్ సే-యంగ్ తో సింధు తలపడనుంది. ఈ టోర్నమెంట్‌లో తన్వి శర్మ, చలిహా, దేవిక సిహాగ్, ఉన్నతి హూడా కూడా ఆడనున్నారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్, ఆయుష్ శెట్టి, కిడాంబి శ్రీకాంత్ బరిలో ఉన్నారు. పురుషుల డబల్స్‌లో సాత్విక్-చిరాగ్ జోడి ఆడనుంది.

**NSD**

---------------------------

**SJ** **MP-I**
**13/10/2026**
**BIMSTEC-DELHI**

India will host the first BIMSTEC Home Ministers' Meeting today in New Delhi, where issues related to terrorism, transnational organised crime, narcotics radicalisation, trafficking, illicit financial flows, and cyber threats will be discussed. In a social media post, Union Home Minister Amit Shah said that the historic meeting underscores the shared resolve of the BIMSTEC to strengthen cooperation in tackling common security challenges, including terrorism, organised crime. He said through decisive coordination, the members will remain committed to building a safer, stronger, and more secure BIMSTEC region. The Bay of Bengal Initiative for Multi-Sectoral Technical and Economic Cooperation (BIMSTEC) is a regional grouping comprising Bangladesh, Bhutan, India, Myanmar, Nepal, Sri Lanka and Thailand. It aims to promote economic and technical cooperation among countries bordering the Bay of Bengal and in its neighbourhood. Bangladesh Home Minister Salahuddin Ahmed will skip the two-day meeting, with a delegation led by Home Affairs Senior Secretary Manzur Morshed Chowdhury to participate in his place.

**NET/SANJEEV/0525/HRS**

**SANJIO** **EP-I** **12/10/2026**
**SHIVRAJ-PMDDKY**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan has said that district-led planning and inter-ministerial coordination is key to agricultural growth. The Minister said this while addressing the national conference on the Prime Minister Dhan-Dhaanya Krishi Yojana (PMDDKY). Emphasising the importance of localised planning, Mr Chouhan said the framework for the PM Dhan-Dhaanya Krishi Yojana had been prepared by district collectors based on actual ground conditions. Mr Chouhan said that PMDDKY prioritises 100 districts that have lagged in agricultural productivity, have low cropping intensity or face inadequate institutional credit flow. He directed officials to promote pulses and oilseeds in rice fallow areas, where fields remain uncultivated after paddy harvesting, through a mission-mode approach. He also called for wider coverage of the Kisan Credit Card scheme and a faster flow of institutional credit, particularly in eastern India and underdeveloped districts. The Minister said that farmers need access to

capital to adopt advanced agricultural technologies and use better seeds and fertilisers. The conference recognised the best-performing districts for their exemplary work.

**<><><>BHANU/ 2022**

**SANJIO EP-1**
**12.10.2026**
**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast thunderstorms and lightning conditions tomorrow over parts of Delhi, Haryana, Chandigarh and Punjab. Similar weather conditions are also expected tomorrow over Andhra Pradesh, Jammu-Kashmir-Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad and Rajasthan. The Weather Agency also predicted thunderstorms over parts of north-east India, Himachal Pradesh, Kerala, Tamil Nadu, Puducherry and Karaikal. According to IMD, hot and humid weather is likely to prevail tomorrow at places over Konkan and Goa.

**<><>RAJNEESH/PRIYA/2045 HRS**

**JEETENDRA NP-II**
**12.10.2026**
**BADMINTON-DENMARK OPEN 2026**

In badminton, PV Sindhu and the men's doubles duo of Satwiksairaj Rankireddy and Chirag Shetty, both BWF World Tour title winners this year, will lead India's campaign at the Denmark Open 2026, which begins tomorrow. Sindhu, faces a formidable opening-round challenge against Olympic champion and world No. 1 An Se-young of the Republic of Korea in women's singles. She will be joined in the women's singles draw by compatriots Tanvi Sharma, Ashmita Chaliha, Devika Sihag and Unnati Hooda. In men's singles, Lakshya Sen will look to regain his form and build on his runner-up finish at the All England Championships earlier this year. He will be joined by Ayush Shetty and former world No. 1 Kidambi Srikanth. In men's doubles, Satwiksairaj and Chirag will return to action for the first time since their quarter-final exit at the Asian Games 2026, where they fell short in their bid to defend their title.

**NET/2240HRS**

**JEETENDRA:AVINASH NP-I**
**12-10-2026**
**JAISHANKAR-EXHIBITION**

External Affairs Minister Dr S Jaishankar has said that technology and tradition must walk together for the progess of India. The Minister said this after inaugurating the exhibition "Nirāmayāta: Healing and Wellbeing in South Asian Texts and Practices in New Delhi today. Dr Jaishankar noted that 'Nirāmayāta' is an exploration of a civilizational understanding of the relationship between individual, society and the natural world. Further, he highlighted the need to recognize the contributions of people like vaidyas, surgeons, hakims, monks, and herbalists who preserved and passed the knowledge on to future generations. Dr Jaishankar added that traditional knowledge can provide valuable perspectives for contemporary inquiry, identifying possibilities through credible research.

**PRIYA/2321HRS**

**JEETENDRA NP-II**
**12.10.2026**
**NEPAL FLOOD**

In Nepal, more than 100 foreign trekkers are stranded at various locations after flooding over the weekend swept away hiking trails and bridges in the country's central region. Authorities rescued 321 people, including 12 foreigners, today after a pre-dawn landslide in Gorkha district, about 100 kilometres west of Kathmandu, blocked the Budhi Gandaki River, triggering downstream flooding. The army said rescue operations would continue tomorrow, even as the river's water level receded. The Budhi Gandaki is a tributary of the Trishuli River, which was affected by a catastrophic flood in August following a glacier collapse in another tributary. The disaster killed 1,457 people, while thousands remain missing. No fatalities were reported in the latest flooding.

**Reuters/0226hrs**

**SJ MP-I**
**13.10.2026**
**GOVERNOR- APPOINTMENT**

President Droupadi Murmu has appointed Governors for six States. Mr. Om Prakash Mathur, who is currently serving as the Governor of Sikkim, will be the new Governor of Keralam. He will replace the current Governor of Keralam, Mr. Rajendra Vishwanath Arlekar, who has been appointed as the Governor of Tamil Nadu. Mr. Dushyant Gautam has been appointed as the new Governor of Sikkim. Besides, the President has appointed Mr. Braj Mohan Ram as the Governor of Odisha, Dr. Sudha Yadav as the Governor of Karnataka, and Dr. Dhal Singh Bisen as the Governor of Uttarakhand. Their appointments will take effect from the dates on which they assume charge of their respective offices.

**CB/Anand/ 0427HRS**

**SJ** **MP-I**

**13.10.2026**

**DILLI DIALOGUE- GOYAL**

Union Minister of Commerce and Industry Piyush Goyal has emphasised that the country's youth must actively participate in India's development journey by bringing fresh perspectives, innovative ideas, and a strong sense of purpose to policy making. Addressing the Dilli Dialogue 2026 in New Delhi yesterday, Mr Goyal highlighted India's resilience and growth trajectory despite global challenges. Mr Goyal stated that India's market of 1.4 billion people, coupled with its young population, is a significant strength. He pointed out that while several economies are facing ageing populations, India's average age remains below 30 and is expected to stay so over the next three decades. He further expressed confidence that India's economy would reach 30 trillion US dollars by 2047.

**BYT- PIYUSH GOYAL**

The Minister expressed his confidence in India's future and the energy and aspirations of youth. He said their ambition and determination make them not merely inheritors of India's growth story, but its architects, driving Bharat towards a future of greater prosperity.

**<><>CB/NISHA/DIPENDRA/0458/HRS**

**SJ**
**MP-I**
**13-10-2026**
**GOVT-DRAFT NATIONAL STEEL POLICY**

The Government has the draft National Steel Policy-Vision 2047, which provides long-term policy framework to build a globally competitive, technologically advanced, environmentally sustainable and resource-efficient steel sector. The Policy aims to meet the country's growing steel requirements, while strengthening India's position in the global steel industry. The policy projects the country’s per capita steel consumption rising to 302 kilogram from the current 116 kilogram, while India’s crude steel production has already increased from 89 million tonnes in 2014-15 to 170 million tonnes in 2025-26. The Policy also projects an increase in the country's steel exports to 45 MT by 2047. Further, it says that India aims a near threefold expansion in crude steel-making capacity to 604 million tonnes by 2047 and raise finished steel demand to 505 million tonnes.

The draft Policy focuses on promoting greater use of steel in infrastructure, housing, transportation, renewable energy, and emerging manufacturing sectors. It also places emphasis on cleaner steel production, seeking to lower average emissions intensity from 2.54 tonnes of carbon dioxide per tonne of crude steel to 1.54 tonnes by 2047 through measures including greater energy efficiency, renewable electricity, increased scrap use and hydrogen-based steel-making.

**<<<>>> PRIYA/ANAND/0500/HRS**

**SJ** **MP-I**
**13.10.2026**

**REV. SC-CENTRE-CANCER DRUGS**

The Centre has informed the Supreme Court that it has decided to regulate trade margins on anti-cancer medicines by capping them at 30 per cent of the maximum retail price (MRP), while the apex court called for a broader review of medicine pricing across the pharmaceutical sector.

Solicitor General Tushar Mehta, appearing for the Union government, told a bench of Justices Vikram Nath and Sandeep Mehta that the Centre

would notify a list of cancer drugs to which the trade margin cap would apply.

The Centre’s second highest law officer submitted that the list could be periodically updated to include additional anti-cancer medicines, depending on market developments and public health considerations, while excluding inexpensive drugs.

The development came after the apex court repeatedly questioned the substantial disparity between the price at which medicines are supplied to retailers and the MRP printed on them, raising concerns over the financial burden on patients and the need for an effective regulatory framework.

However, the Justice Vikram Nath-led Bench questioned whether the proposed measure would address the wider problem of excessive trade margins on medicines and medical devices beyond the anti-cancer segment.

During the hearing, the top court cited the example of an Indian-made cardiac stent supplied to retailers at around 5,000 rupees but carrying an MRP of 25,000 rupees, and questioned the justification for such a disparity.

SG Mehta responded that stents were already subject to price caps. The apex court has now posted the matter for further hearing on October 27.

**<<<>>>CB/ BISHAL/IANS/0453/**

**SANJIO : NAVNEET** **EP-I**
**12.10.2026**
**NADDA ICMR RESEARCH CENTRE**

The Union Minister for Health and Family Welfare Jagat Prakash Nadda has said that the Central Government, under the leadership of Prime Minister Narendra Modi, is continuously extending support to strengthen healthcare facilities in Himachal Pradesh.

He was speaking today on the occasion of laying the foundation stone of the country's first High-Altitude Health Research Centre of the Indian Council of Medical Research (ICMR) at Keylong in the tribal district of Lahaul-Spiti.

Jagat Prakash Nadda said that the geographical conditions of Lahaul-Spiti are different from those of other parts of the country. He stated that the centre would play a significant role in studying the unique health challenges of Himalayan regions and the effects of extreme high-altitude conditions on the health of personnel deployed in these areas, thereby

helping ensure better healthcare services.

Nadda appreciated the collaboration between the Indian Council of Medical Research and the Armed Forces Medical Services in establishing the research centre. He said that this joint initiative would bring scientific expertise and medical experience together on a common platform.

The Union Minister said that the centre would prove beneficial in the long term for tribal communities and armed forces personnel deployed in high-altitude regions.

**(SOUND BYTE - JAGAT PRAKASH NADDA)**

The Union Minister of State for Defence Sanjay Seth, Leader of the Opposition Jai Ram Thakur, Member of Parliament Kangana Ranaut, and several other dignitaries were present on the occasion.

Later, The Union Minister Jagat Prakash Nadda also inaugurated a scientific exhibition at the Keylong Police Ground.

**<<>>RITESH KAPOOR/SHIMLA/MAIL/1934**